31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 22 అక్టోబర్ 2025 పేజీలు : 8

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 21:** గ్రామపంచాయతీ, సబ్ సెంటర్ ,అంగన్వాడి భవన నిర్మాణంలో గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని సింగరావుపేట ,శ్రీరాం నగర్,ఇటిక్యాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు,అంగన్వాడీ, గ్రామ పంచాయతీ, హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు 2లో






# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 21 :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారు. భారత్–చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటి బుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడక్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి.సరిహద్దు భద్రతాదళం, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే మహత్తర బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ -2లో




## దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది

- మంత్రి అడ్లూరి తొలి సంతకం.. జగన్నాథ్‌పూర్ బ్రిడ్జి మంజూరు పైనే..!
- బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించా
- జగన్నాథ్‌పూర్,బోర్నపల్లి బ్రిడ్జికి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు
- ఆదివాసి గ్రామాల్లో ఇండ్ల నిర్మాణం పై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 21:** జగన్నాథపూర్, బోర్నపల్లి వంతెన నిర్మాణం గిరిజనుల దశాబ్ద కలవని మంత్రి అడ్లూరి దృష్టికి తీసుకెళ్లగా అడ్లూరి మంత్రిగా బాధ్యతలు చేపట్టి వెంటనే జగన్నాథ్ పూర్,బోర్నపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి మంజూరు పైనే తొలి సంతకం చేశారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గిరిజన గ్రామంలో దీపావళి దండారి గుస్సాడీ వేడుకలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆదివాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే ఆరాధ్య దేవత 'ఏత్మాసార్ పేన్' పేరిట చేసే ప్రత్యేక పూజోత్సవం,డప్పుల దరువు, గజ్జెల మోత, గుస్సాడీలు వేసే స్టెప్పులు,ఒకవైపు కోలాట నృత్యాలు,మరోవైపు గోండి పాటల నృత్యం,హాస్యనాటికల ప్రదర్శనలతో అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇంటి నిర్మాణం చేపట్టేలా ముఖ్యమంత్రి 2లో

## శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్
- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 21 :** శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యమని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్,విధి నిర్వహణ లో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్లు అన్నారు. మంగళవారం విధి నిర్వహణలో,దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు.పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఆనంతరం సాయుధ పోలీసులు శోక్ క్రెస్ట్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ 2లో

## బాధితురాలికి న్యాయం చేయాలి



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 21 :** కోరుట్ల మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విధులు నిర్వర్తిస్తున్న మహిళ కార్మికురాలిపై గత మూడు నెలలుగా వేధింపులకు గురి చేస్తున్న జవాన్ పై చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని తెలంగాణ మున్సిపల్ కార్మికుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఉస్మాన్ డిమాండ్. చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఓ మహిళ కార్మికురాలిని జవాన్ వేధింపులకు గురి చేస్తున్నా కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, కమిషనర్ స్పందించి విచారణ జరిపి బాధ్యుడైన జవాన్ పై చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీల్లో పని చేస్తున్న మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని,కార్మికులు విషయాలను బయటకు చెబితే విధుల నుంచి తొలగిస్తామని అధికారులు భయాభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాధిత కార్మికురాలికి న్యాయం జరిగేలా చూడాలన్నారు.

## సీఎంను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,అక్టోబర్ 21 :** జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మంగళవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.నిధుల మంజూరుకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**మొదటి పేజీ తరువాయి...**సకాలంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని లబ్ధిదారులను అడిగి ఆరా తీశారు.గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఎన్ని గ్రౌండ్లింగ్,స్లాబ్ దశకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి సెర్ప్, ద్వారా రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని రవాణా కూలీల వేతనాలు మాత్రం లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు,జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్, తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 21 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభివందనాలు తెలిపారు.ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని జువ్వాడి నర్సింగరావు ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...** అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని ,ఇది అభినందనీయ మన్నారు.విధి నిర్వహణలో అమరులైన టువంటి వారికి వారి కుటుంబ సభ్యుల కు సహాయ సహకారాలు అందిస్తూనే వారికి ఎల్లప్పుడూ సపోర్టుగా పోలీస్ ఆఫీసర్స్ కావచ్చు.జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం,అభివృద్ధి పోలీస్ శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా సమాజంలో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ,సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాతత్పరతతో పని చేస్తుందన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలే నిని వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్ప కుండా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డేను ఘనంగా నిర్వహిస్తోందన్నా రు.అమర వీరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా అక్టోబర్ 21 నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, క్యాండిల్ ర్యాలీ, 2కె రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం హాజరైన అమరవీరులు కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, వారి సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైంత చత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. డిఎస్పీలు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, సీఐలు, ఎస్ ఐలు, అమరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది

**మొదటి పేజీ తరువాయి...**రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలకు పట్టాలు ఇప్పించేందుకు తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. జల్ ..జంగిల్.. జమీన్ అనే నినాదంతో ఆంగ్లేయుల గుండెల్లో వణుకు పుట్టించిన నాయకుడు కొమురం భీం అని ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని తెలిపారు.రాయికల్ మండలం జగన్నాథపూర్,బోర్నపల్లి గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి అడ్లూరికి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్,రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాల క్రితం బ్రిడ్జ్ నిర్మిస్తానని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్, కోడిపెల్లి ఆంజనేయులు,శంకర్ ,బీర్ సాబ్, శిడెం భీం, మారుతీ, సచిన్,తలారి రాజేష్,బాపురపు రాజీవ్,బత్తిని నాగరాజు,ఉప్పు లక్ష్మణ్,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**మొదటి పేజీ తరువాయి...**దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు.హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటి బుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే.సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు,జనంతో ఛీత్కా రాలు... ఇలా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్నా ఎవరూ గుర్తిం చడం లేదని చాలామంది పోలీసులు వాపోతున్నారు. పోలీసులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు. పోలీసులకు షిఫ్ట డ్యూటీలు అమలు చేయలంటూ ఉమ్మడి ప్రభుత్వం 2007లో జీవో జారీ చేసింది. తొమ్మిదేళ్ళు గడిచినా ఆ ఊసే లేదు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల విధులు విభిన్నం. వీరికి పని గంటలతో సంబంధం ఉండదు. నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రతిక్షణం ఆలోచించాల్సిందే. దీంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడి కారణంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోలీసులు అందరినీ పరిగణనలోకి తీసుకొంటే 80 శాతం మంది తలనొప్పి, బీపీ, మధుమేహం, మెడ, వెన్నునొప్పి ఇలా ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. హోంగార్డు,కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్ల పరిస్థితి మరీ దారుణం. డ్యూటీకి వచ్చింది మొదలు తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు విరామం లేకుండా పనిచేయాల్సిందే. బందోబస్తు డ్యూటీల్లో పాల్గొనేవారి పరిస్థితి సరేసరి. సిబ్బంది కొరత కారణంగా సెలవులు మంజూరుకాకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా రోజూ 40 మంది సిబ్బంది అనారోగ్యంతోనే విధులకు హాజరవుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం వారికి అదనపు వేతనం చెల్లిస్తున్నా సరైన ఆరోగ్య పరీక్షలు లేనికారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఇన్ని సమస్యల మధ్య సమాజానికి సేవ చేస్తున్న పోలీసులను గౌరవించడం మన బాధ్యత.

**జగిత్యాల జిల్లాలో పోలీసు అమరులు....**

ఆనాటి కరీంనగర్ జిల్లాలోని ప్రస్తుత జగిత్యాల జిల్లాలో గల ధర్మపురి సర్కిల్ కేంద్రంలో ధర్మపురి బస్టాండ్ సమీపంలో పీపుల్స్ వార్ నక్సల్స్ ధర్మపురి లో పని చేస్తున్న రామడుగు మండలం వేదేరే గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సి.హెచ్. కోమల్ రెడ్డి, పీసీ 1072 ను జూలై 23,1985 నాడు జిల్లా లో మొట్ట మొదటి సారిగా పోలీస్ ల పై కాల్పులు జరిపి హత మార్చారు. ఆ తర్వాత కథలాపూర్ మండలం భూషణ్ రావు పేట లో ఫిబ్రవరి 23,1991నాడు ముహమ్మద్ మొయిన్ ఒద్దీన్ పీసీ నెంబర్ 852,మరియు హెడ్ కానిస్టేబుల్ హెచ్.సి 485, ఫాజలోద్దీన్ లను పీపుల్స్ వార్ నక్సల్స్ కాల్చి చంపడం జరిగింది. జగిత్యాల మండలం హబ్సిపూర్ గ్రామంలో సెప్టెంబర్ 10,1991నాడు సయ్యద్ మోబిన్ హెడ్ కానీస్టేబుల్ హెచ్.సి 520 ను కాల్చి చంపడం జరిగింది. మెట్ పల్లి లో ఏప్రిల్ 28,1993 నాడు, హెడ్ కానిస్టేబుల్ హెచ్.సి 1113, యం.ఏ, లతిఫ్ ను కాల్చి చంపడం జరిగింది. సారంగాపూర్ మండలం బట్టపల్లి, పోతారం, నేరెళ్ల గ్రామాల మధ్య పీపుల్స్ వార్ నక్సల్స్అమరచిన బ్లాస్టింగ్‌లో అక్టోబర్ 12,1993 నాడు సారంగాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన హెచ్.సి నెంబర్ 1515, శ్రీనివాస్, పీసీ నెంబర్ 1713, రాజయ్య, పీసీ, శ్రీనివాస్, పీసీ, నెంబర్ 812,ప్రకాష్ లు హతం అవ్వడం జరిగింది.

**అమరులు..... వీరే....**

1998 మే 28న బెల్లంపల్లి పాతబస్తీ దగ్గర సికాస (సింగరేణి కార్మిక సమాఖ్య) పోలీసులకు మధ్య జరిగిన కాల్పుల్లో హెడ్ కానిస్టేబుళ్లు సంజీవ్ కుమార్, శేషులు మరణించారు. 1999 డిసెంబర్ 2న ఖానాపూర్ మండలం తార్లపాడు వద్ద మావోయి స్టులు మందుపాతర పేల్చడంతో ఖానా పూర్ స్సై సింగం మల్లేష్, కానిస్టేబుళ్ పున్నం చండ్లు మరణించారు.

పి.చక్రపాణి (సీఐ), ఎస్సైలు సీహెచ్ లక్ష్మణ్ రావు , టి.రాజన్న , బి . కోటి నాయక్, అహ్మద్ షరీఫ్, ఎస్. మల్లేష్, సయ్యద్ ఖాదీర్ ఉల్ హక్ , సీహెచ్ మధన్ మోహన్ (ఎఎస్సై), హెడ్ కానిస్టేబుల్ ళ్లు ఎం లక్ష్మణ్ , ఎంఎ గఫర్, ఎండీ జాహురు ద్దీన్, ఎంఎ జలీల్, ఎకె హైదేర్, తాహేర్ మహ్మద్, ఎ. గోవర్ధన్, సయ్యద్ హమీద్ ఉద్దీన్, జానరావు, ఎ. సంజీవరెడ్డి, జి. శేషయ్య, కానిస్టేబుళ్లు ఎస్ఎస్. చారి, అశోక్ రావు, కె. జగన్నాథ్ రావ్. విఠల్ సింగ్, జె. ముకుంద్ రావ్, పి.రఘునాథ్, ఎంఎ జావిద్, జి. బాపురావ్, వేణుగో పాల్, బోజరాం, మోహన్ దాస్,గణపతి, సాగిర్ అహ్మద్, కె. అశోక్, జె. సతీష్ బాబు, మంగిలాల్, సి. రామరావు, అంకమ్ రావు, ఆర్. కబీర్ దాస్, ఎం. గోవింద్ రావ్, ఆర్. శంకర్, ఆర్. ఓంకార్, కె. సుభాష్, శివశంకర్, కె. రాజేశ్వర్, పూనమ్ చంద్, ఆర్. నర్సయ్య, ఆర్. నర్సయ్య, ఎ. భీంరాట్లు లు అమరులయ్యారు.

# ధర్మపురిలో అమర వీరుల సంస్మరణ స్తూపం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

విధి నిర్వ హణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల సంస్మరణ నేపథ్యంలో ప్రజల భాగస్వామ్యంతో స్తూపాన్ని నిర్మించారు. కరీంనగర్ పాత జిల్లాలోనే ప్రప్రథమంగా పోలీసు స్టేషన్ బయట ప్రజా సహకారంతో నిర్మించిన పోలీసు అమర వీరుల స్థూపాన్ని 2005 సంవత్సరంలో అక్టోబర్ 21వ తేదీన లాంఛనంగా ఆవిష్కరించారు. పీపుల్స్ వార్ ఉద్యమ చరిత్రలో రాష్ట్రం లోనే ప్రప్రథమంగా ధర్మపురి క్షేత్ర నడిబొడ్డున సాయుధ ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని (ఎ.ఆర్ కానిస్టేబుల్ 1072)1985,జూలై 23న హతమార్చడం జరిగింది. 2004 సంవత్సరం నిర్వహించిన అమర వీరుల వారోత్సవాల సందర్భంగా,ప్రజా ప్రతినిధులు,నాయకులు చేసిన సూచనలను అనుసరించి,క్షేత్రంలో పోలీసు అమర వీరుల స్మృత్యర్థం






స్థూపాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో,2005లో అమరవీరుల సంస్కరణ దినమైన అక్టోబర్ 1వ తేదీన, అమర పోలీసుల స్థూపాన్ని ఆవిష్కరిం చేందుకు పోలీసు అధికారులు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో హింసలో అసువులు బాసిన పోలీసులు నిరంతరం స్మరణకు వచ్చేలా సదరు నిర్మాణ కార్యక్రమాన్ని నాటి సర్కిల్ ఇన్స్పెక్టర్ దామెర నర్సయ్య, సబ్ ఇన్స్పెక్టర్ కట్ట హరిప్రసాద్ ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించగా, 2005లో సిఐ నల్ల మల్లారెడ్డి చొరవతో, ఎస్ఐ కోటేశ్వర్ సిబ్బంది నిర్మాణ పనులను పూర్తి గావించారు. నాటి సిఐ మల్లారెడ్డి స్తూపావిష్కరణ చేశారు. రాష్ట్రం లోనే ప్రప్రథమంగా తీవ్రవాదులచే ధర్మపురి క్షేత్ర నడిబొడ్డున , బస్ స్టేషన్ సమీపాన, 1985 జూలై 23వ తేదీన పీపుల్స్ వార్ చే కాల్చి చంపబడిన సాయుధ కానిస్టేబుల్ చల్ల కోమల్ రెడ్డితో పాటు ధర్మపురి మండలంలోని నేరేళ్ళ మరియు సారంగాపూర్ మండలంలోని బట్ట పెల్లి, పోతారం మధ్య రోడుపై 1993 అక్టోబర్ 12వ తేదీన పీపుల్స్ వార్ తీవ్రవాదులు పేల్చిన మందు పాతరలో మృతి చెందిన సారంగాపూర్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ (శ్రీనివాస్ 1515), అదే స్టేషన్లో పని చేసిన శ్రీనివాస్ (పిసి 2290), జగి త్యాల టౌన్లో పనిచేసిన ప్రకాశ్ (పిసి 1818) జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో పనిచేసిన రాజయ్య (పిసి176) ల సంస్మరణార్థం వారి పేర్లు చెక్కిన, ఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఈఏడూ మంగళ వారం ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహా రెడ్డి మార్గదర్శకత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సమీపంలోని అమర వీరుల స్తూపం వద్ద పోలీసులు సంస్మరణ దినాన్ని ఘనంగా జరిపేందుకు సన్నాహాలు చేశారు.

# ప్రమాదాలు జరిగిన మారని రైతుల తీరు

**-రహదారి పైన ధాన్యం రాశులు**
**-స్వంత కల్లాలు లేక రోడ్లపై ధాన్యం**
**- పెరుగుతున్న ప్రమాదాలు**
**- అవగాహన కల్పించని అధికారులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (21) :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన మెక్కజోన్న,వరి ధాన్యం విక్రయించేందుకు సరైనా కల్లాలు లేకపోవడంతో రైతులు ధాన్యాన్ని రహదారులపై పోసి విక్రయించాల్సి వస్తుంది. ఇటీవలే కురిసిన వర్షాలకు ధాన్యాన్ని రైతులు తరలించడానికి పలు ఇబ్బందులు ఎదుర్కోన్నారు.రైతులు రహదారులపై ధాన్యాన్ని పోయకుండా సంబంధిత అధికారులు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. దింతో తరుచు రహదారి పైన వరిదాన్య రాశుల పైన రక్షణ కోసం ఏర్పాటుచేసిన పాలిథిన్ కవర్లపై వాహనదారులు వెళ్లడంతో ప్రమాదాలు జరగగా ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి నెలకొం టుంది. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు,తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా,యామపూర్,ఫకీర్ కొండాపూర్,వెములకుర్తి,బర్దిపూర్, ములరాంపుర్,ఎర్దండి,కోమటికోండా పుర్,వర్షకొండ,డబ్బా,ఎర్రపూర్, అమ్మకపెట్,ఇబ్రహీంపట్నం,కేశాపూర్, కోజన్ కోత్తురు గ్రామాల్లో ఖరిఫ్,రభీ కాలలో రైతులు పండించిన మొక్కజోన్న, వరి ధాన్యం ఎండబెట్టేందుకు రైతులకు సరైన కళాలు లేకపోవడంతో రహదారి పైనే తూర్పు ఆరబెట్టుకొని పంటను ఎండబెట్టుకొని ఎండిన పంటపైన తాళిపను కవర్లను ఏర్పాటు చేసి పక్కన రాళ్లను ఉంచడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలో ఇటీవల కాలంలో మొక్కజొన్న వరి ధాన్యాల పైన దాదాపు పొద్దుల సంఖ్యలో ప్రమాదాలు జరిగిన రైతులు తీరు మార్చుకోవడం లేదు. ధాన్యాన్ని రక్షణ కోసం సరైన కళాలను ఏర్పాటు చేసుకోకపోగా రహదారి పైన వారికి నచ్చిన రీతిలో కుడి ఎడమ తేడా లేకుండా ధాన్యం పోసుకొని వాహనదారుల ప్రమాదాలకు ఓ వంతు కారణమవుతున్న సంబంధిత శాఖల అధికారులు రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించి వారికి కల్లాలను మంజూరు చేయించడంలో విఫలమవుతున్నారని స్థానిక ప్రయాణికులు వాపోతున్నారు. రైతులకు అవగాహన కల్పించి రహదారుల పైన మొక్కజొన్న వరి తదితర పంటలను రహదారుల పైన పోయకుండా అవనగాహన కల్పించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

**రైతులు రహదారి పైన దాన్యం అరబెట్టద్దు**

**మహమ్మద్ సలిం ఇబ్రహింపట్నం ఎంపిడిఓ**

రైతులు మెక్కజోన్న,వరి దాన్యం పంటలు రహదారి పైన పోస్తు బండరాల్లు పెట్టం సరికాదు ఇప్పటికే అవగాహన కల్పిస్తున్నాం. తోటలలో కల్లాలు ఎర్పాటు చేసుకుని పండిన పంట అరబెట్టు కోవటం మంచిది. రహదారి పైన దాన్యం అరబోయడం మానుకోవాలి.

**రహదారుల పైన దాన్యం ఆరబెట్టే వారిపై చట్టపరమైన చర్యలు**

**అనిల్ ఎస్ ఐ ఇబ్రహింపట్నం**

రైతులు మీ యొక్కవరి,మెక్కజోన్న ధాన్యం కుప్పలను రోడ్లపై గాని,రోడ్లకీ ఇరు ప్రక్కల గానీ అర పెట్టరాదని, ఒకవేళ మీరు అలా పెడితే అది ప్రమాదాలకు దారితీస్తుంది కాబట్టి రోడ్డు ప్రక్కన ధాన్యం వేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుటాం.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యాలి

**-డిప్యూటీ తహసీల్దార్‌కు వర్షకోండ రైతుల వినతి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో మెక్కజోన్న, వరి దాన్యం కోనుగోలు కేంద్రం ఎర్పాటు చేయ్యలని కోరుతు మంగళవారం వర్షకోండ రైతులు ఇబ్రహింపట్నం డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్‌కు ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని తహసిల్ కార్యలయం లో వినతిపత్రం అందజేశారు. గ్రామంలో రైతు వేదిక రైతు క్లస్టర్ ఉందని,గ్రామం మేజర్ గ్రామం గ్రామంలో రైతులు మెక్కజోన్న పంట,వరి ధాన్యం కానీ,అత్యధికంగా పండించడం జరుగుతున్నదని గ్రాములో మార్క్ ఫైడ్ ద్వారా మెక్కజోన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయ్యలని రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో దోమకొండ చిన్నరాజన్న,అశోక్, రాజన్న, శంకర్,పెద్ద రాజన్న, రాజం,ఆశన్న,రాజేంధర్,గంగాధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## దీపావళి పండగ సంబరాలు

**-లక్ష్మీ పూజలు,కేదారేశ్వర స్వామి నోములు**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్,తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటి కోండాపుర్, వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో సోమవారం, దీపావళి పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉదయం గోదవరి నదిలో పుణ్య స్నానాలు అచరించారు. సమిపం లోని అలయాలలో పుజలునిర్వహించారు. ఇంట్లో,పలు దుకాణం, వ్యాపార సముదాయలలో పచ్చని తోరణాలు అలంకరించుకోని లక్ష్మీ దేవిని కోలుదిర్చుకోని లక్ష్మీ పుజలు చేసుకున్నరు. మంగళవారం కేదారేశ్వర స్వామి వ్రతాన్ని ఆచార సాంప్రదాయ పద్ధతి ప్రకారంగానిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఇంటింటా మహిళలు రంగవల్లులు అలరించాయి. చిరుదివ్వెల దీపాల కాంతులు వెదజల్లాయి. ప్రధానంగా ప్రతి ఇంటా చిన్న పిల్లలు ఆనందోత్సవాలతో టపాసులు కాల్చడం కనిపించాయి. గ్రామాల్లో పటాకుల సంబరాలు అంబరాన్నంటాయి. ముడు రోజుల పాటు దిపావళి పండగ కోనసాగింది.

## చేతికొచ్చిన పంటవర్షార్పణం....!

**-అకాల వర్షంతో అన్నదాత అతలాకుతలం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ ,తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండా, యమాపూర్ ,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి,బర్తిపుర్,మూలరాంపూర్, ఎర్దండి ,కేశపూర్,కోజన్ కొత్తూరు,కోమటి కొండాపూర్,వర్షకొండ,డబ్బా,ఎర్రపుర్,అమ్మక పెట్,ఇబ్రహీంపట్నం గ్రామలలో మంగళవారం కురిసిన అకాల వర్షం ఈదురు గాలి కారణంగా చెతికోచ్చిన వరి పంట నేలకోరిగింది,మెక్కజోన్న పంట విక్రయసమయం లో కోనుగోలు కేంద్ర లలో,రైతుల చెంత వర్షంతో తడిసి ముద్దఅయింది రైతులు పంటల రక్షణకు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. గ్రామలలో వరి,మెక్కజోన్న ,తదితర పంటలు జలమం అయ్యాయి. మెక్కజోన్న పంటలను రక్షణ కోసం కోనుగోలు కేంద్ర లలో తాలిపాన్ కవర్ లతో రక్షించుకునే ప్రయత్నం చేశారు. పంటలనష్టం పైన అరాతిశారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 21 :** రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ బూర్గుల రాజేందర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి జీవన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు బాపురపు నరసయ్య, మహిపాల్, పాశం భూమయ్య, షాకీర్, దాసరి గంగాధర్,రాజ రెడ్డి, ఆనందం,రాజేష్,రాజీవ్ తదితరులున్నారు.

# ప్రారంభించారు.. కొనుగోలు మరిచారు...

**-అకాల వర్షానికి మొక్కజొన్న పంట వర్షార్పణం**



**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 21 :** ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను విక్రయించు కునేందుకు మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మార్కెఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఇటీవల ప్రారంభించారు.కొనుగోలు చేయడం మరిచిన వైనం మల్లాపూర్ మండలంలో జరిగింది.ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు.కానీ సంబంధిత అధికారులు మక్కలను కొనుగోలు చేయడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో అకాల వర్షానికి మార్కెట్ యార్డులోకి తెచ్చిన మక్కలు మంగళ వారం కురిసిన వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయింది.ఈ విషయమై స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ అంతాడుపుల పుష్పలత,నర్సయ్యలను వివరణ కోరగా డీసీఎంఎస్ కు కొనుగోళ్లు చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.అలాగే ఏఎంసీ కార్యదర్శి సురేందర్ నీ వివరణ కోరగా మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినది వాస్తమే కానీ పై అధికారులు తూకం వేయడానికి తమకు ఆదేశాలు రాలేవని వివరించడం గమనార్హం.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న గింజలు తూకం త్వరితగతిన చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# బహరేన్ మార్చురీలో ఐదేళ్లుగా గుర్తింపుకు నోచుకోని శవం

**-ఐదేళ్లుగా బహరేన్ శవాగారంలో మెట్‌పల్లి వాసి మృతదేహం**
**-సహాయం కోసం 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'ని ఆశ్రయించిన మృతుడి సోదరుడు**
**-18 ఏళ్లుగా కడు పేదరికంలో ఒంటరిగా నివసిస్తున్న మృతుడి భార్య**




Passport Preview Details
भारत गणराज्य REPUBLIC OF INDIA
P IND
NARESH SREEPADA
INDIAN M 04/05/1986
METPALLY
15/09/2006 14/09/2016

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 21 :** అతడు బహరేన్‌లో తప్పిపోయాడని, ఎలాంటి సమాచారం లేదని కుటుంబ సభ్యులు ఎన్నో ఏళ్లుగా ఆవేదనతో ఎదిరి చూశారు.ఈలోగా కన్న తల్లిదండ్రులు,పెంచుకున్న తల్లిదండ్రులు మృతి చెందారు.పిల్లలు లేని భార్య ఒంటరిదై పోయింది. బహరేన్‌లో ఐదేళ్ల క్రితం అసువులు బాయడంతో,శవాన్ని గుర్తించే వారు లేకపోవడంతో మృతదేహాన్ని మార్చురీ లో భద్రపరిచిన సంఘటన జరిగింది. బహరేన్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులను ఉటంకిస్తూ ఇటీవల ఒక పత్రికలో వార్త రావడం తో...జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణం రాంనగర్ కు చెందిన శ్రీపాద నరేష్ ఐదేళ్ల క్రితం బహరేన్ లో మృతి చెందిన విషయం వెలుగులోకి వచ్చింది. బహరేన్ లో మృతి చెందిన తన సోదరుడు శ్రీపాద నరేష్ మృతదేహాన్ని త్వరగా ఇండియాకు తెప్పించాలని ధర్మపురి ఆనంద్ మంగళవారం హైదరాబాద్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట దరఖాస్తు చేశారు. ఇండియన్ ఎంబసీ,విదేశాంగ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. మెట్‌పల్లిలోని సామాజిక సేవకులు బొక్కెనపల్లి నాగరాజు,మాడిశెట్టి నాగరాజు,మొరపు తేజ,తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి మృతుడి కుటుంబానికి భరోసా ఇచ్చి మార్గదర్శనం చేశారు.బహరేన్‌లోని సోషల్ వర్కర్ కోటగిరి నవీన్ ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు.18 ఏళ్ల క్రితం,జూలై 2007 లో బహరేన్‌కు బతుకుదెరువు కోసం వెళ్లిన నరేష్,మొదట నిర్మాణరంగ కార్మికుడుగా,తరువాత బాబ్‌కాట్ ఆపరేటర్,డీజిల్ మెకానిక్‌గా పనిచేశారు.కంపెనీ వదిలి 'ఖల్లివెల్లి' అయినట్లు సమాచారం.మొదట్లో తల్లి దండ్రులు,భార్య,బంధువులతో ఫోన్‌లో అందుబాటులో ఉండేవాడు.గత కొన్నేళు ్లగా సమాచారం సంబంధాలు తెగిపోయాయి.నరేష్‌కు జన్మనిచ్చిన తల్లి దండ్రులు ధర్మపురి భారతి,అశోక్. అతడి బాల్యంలో శ్రీపాద నర్సయ్య, శ్రీపాద లక్ష్మి దంపతులు దత్తత తీసుకున్నారు.కాలక్రమంలో వీరందరూ మృతి చెందారు.పిల్లలులేని,నరేశ్ భార్య శ్రీపాదలత (మునికోట నాగమణి) ప్రస్తుతం ఆమె తల్లిదండ్రుల గ్రామమైన కలికోట,కథలాపూర్ మండలంలో కడు పేదరికంలో ఒంటరిగా నివసిస్తున్నారు.

# సత్సంగ సదనంలో 65వ వార్షికోత్సవ వేడుకలు

**-ఈ నెల 24వ తేదీ నుండి నవంబర్ ఒకటవ తేదీ వరకు శ్రీ మాద్భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 21 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనంలోఈ నెల 24 వ తేదీ నుండి నవంబర్ తేదీ వరకు శ్రీమాద్భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం నిర్వహిస్తున్నట్లు సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా 65 వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను సోమవారం సత్సంగ సదనంలో భక్త బృందంచే ఆయన ఆవిష్కరించారు. సత్సంగ సదనం వ్యవస్థాపకులు బ్రహ్మీభూతులైన భక్త శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల ఆశీస్సులతో 1960 నుండి సత్సంగ సదనం ద్వారా 64 సంవత్సరాలలో 12 జిల్లాలలో 1008 భక్త సంఘములు స్థాపించి ఎల్లారెడ్డిపేట,పండరీపురం కంచి, ఋషికేషు,అయోధ్య,ద్వారక,వారణాసి (కాశి),ఉజ్జయిని,బృందావనము వేములవాడలలో సత్సంగ సదన భవన ములు నిర్మించడం జరిగిందన్నారు. 24వ తేదీ కార్తీకశుక్ల తదియశుక్రవారం మధ్యాహ్నం 1:00నుండి సాయంత్రం 5:00 గంటల వరకు భక్తుల భగవద్గీత ఉపన్యాసములు 25వ తేదీ శనివారం నుండి ప్రతినిత్యం సత్సంగ సదనమున ఉదయం 6:00 నుండి 8:00 గంటల వరకు ప్రభాతభేరి గీత పారాయణం సూర్య నమస్కారములు సాయంత్రం 7:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సత్సంగ సదనం అధ్యక్షులు శ్రీ బ్రహ్మచారి లక్ష్మారెడ్డి బోధిస్తారు.శ్రీ జగద్గురువులు శ్రీ శృంగేరి శారద పీఠాధీశ్వరుల దివ్య ఆశీస్సులతో శ్రీమద్భాగవత సప్తః జ్ఞాన యజ్ఞం 25వ తేదీ శనివారం నుండి 31 -10- 2024 శుక్రవారం వరకు ఉదయం 9:00 గంటలనుండి 12 :00 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు పౌరాణిక ప్రవర ప్రవచన చక్రవర్తి శ్రీ శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి గారి ప్రియ శిష్యులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారిచే శ్రీమద్భా భాగవత సప్తహం జరుగుతుంది, పెద్దలచే ప్రవచనములు జరుగును ఇట్టి కార్యక్రమంలో భక్తులందరు పెద్దల ప్రవచనములు విని భగవత్ కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా భోజన వసతులు ఏర్పాటు చేసినట్లు అయిన ప్రకటించారు.

## అక్రమంగా మట్టి తవ్వుతున్న వాహనాల పట్టివేత



**చురకలు విలేకరి,మల్లాపూర్,అక్టోబర్ 21 :** మల్లాపూర్ మండల కేంద్ర శివారులోని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. మల్లాపూర్ తహసీల్దార్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండల గ్రామ శివారులోమట్టి తవ్వకానికి ఉపయోగిస్తున్న రెండు జేసిబిలు, రెండూ ట్రాక్టర్ల వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సంద్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా మట్టిని తవ్వినా,రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయుడిని అభినందించిన కలెక్టర్



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 21 :** గొల్లపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాఘవపట్నంలో జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డి.మల్లేష్ బాటని విభాగంలో ఇథనోమిడిసినల్ ప్లాంట్స్ పై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మరియు జిల్లా విద్యాధికారి రాము అభినందించారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్‌రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం



**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 21 :** తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పండుగలు - సంప్రదాయాలపై టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రసంగించారు. అనంతరం జిల్లా లో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 12 మంది రిటైర్డ్ ఉద్యోగులకు దీపావళి పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,అసోసియేట్ అధ్యక్షులు బొల్లం విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, సత్యనారాయణ,ఎం.డీ.యా కూబ్,పి. అశోక్ రావు,సంయుక్త కార్యదర్శులు విఠల్, కట్ట గంగాధర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు మురళి,రాయికల్ అధ్యక్షులు వై. వేణు గోపాల్ రావు,ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, మల్యాల అధ్యక్షులు ఎం. డీ.యా కూబ్, కార్యదర్శి వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ హక్కుల ఉల్లంఘనపై ఆవేదన

**-విధులకు రాజీనామా చేసిన శ్రీప్రేమ**

**చురకలు విలేకరి, ఎండపల్లి, అక్టోబర్ 21 :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ట్రాన్స్‌జెండర్‌లను ట్రాఫిక్ అసిస్టెంట్‌లుగా నియమించడం సమాజంలో సమానత్వానికి దారితీసే అడుగుగా ప్రశంసలు పొందిన విషయం తెలిసిందే.అయితే,ఈ నియామకాల్లో భాగంగా పనిచేస్తున్న జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన ట్రాన్స్‌జెండర్ శ్రీప్రేమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులు మరోవైపు



చర్చనీయాంశంగా మారాయి. హైదరాబాద్ మలక్‌పేట్‌లో విధులు నిర్వహిస్తున్న సందర్భంగా తనపై వివక్షతతో కూడిన ప్రవర్తన,హక్కుల ఉల్లంఘన,ట్రాన్స్‌జెండర్ కార్మిక చట్టం అమలులో నిర్లక్ష్యం జరుగుతోందని శ్రీప్రేమ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగంపట్ల ఆసక్తి ఉన్నప్పటికీ, రోజువారీ అవమానాలు భరించలేక పోయి విధులకు రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆమె పేర్కొన్నారు. తాము కూడా ఈ సమాజంలో భాగమేనని,తమను హక్కులను గౌరవించాలని,తమకు సమాన అవకాశాలు ఇవ్వాలని అని శ్రీప్రేమ ప్రభుత్వాన్ని కోరారు.ట్రాన్స్‌జెండర్‌లకు నిజమైన గౌరవం లభించేలా,వారు గౌరవప్రదంగా జీవించగల వాతావరణం ఏర్పడేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# అమర పోలీసులకు ఘన నివాళులు

**రామ కిష్టయ్య సంగన భట్ల**

అవిభక్త కరీంనగర్ జిల్లా లోనే ప్రప్రథమంగా పోలీసు స్టేషన్ బయట ప్రజా సహకారంతో ధర్మపురి క్షేత్రంలో నిర్మించిన పోలీసు అమరవీరుల స్తూపం వద్ద మంగళ వారం ధర్మపురి పోలీసుల ఆధ్వర్యంలో అమర వీరులకు నివాళులు అర్పించారు. పీపుల్స్ వార్ ఉద్యమ చరిత్రలో అవిభక్త ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ధర్మపురి క్షేత్రం నుండి బొడ్డున సాయుధ ఎఆర్ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని హతమార్చడం జరిగింది. ఈ నేపథ్యాన్ని దృష్టి యందుంచుకుని క్షేత్రంలో గత సి.ఐ.లు దామెర నర్సయ్య మరియు నల్ల మల్లారెడ్డిలచొరవ ఫలితంగా ఎస్ఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో, పోలీసు అమరవీరుల స్మృత్యర్థం 2005 సంవత్సరంలో స్థూపాన్ని నిర్మించగా,



ప్రస్తుతం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసులు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో ప్రధాన కార్యక్రమంగా,ధర్మపురి క్షేత్రంలో అమరవీరుల సంస్మరణ దినమైన మంగళ వారం విధి నిర్వహణలో గతంలో అసువులు బాసిన పోలీసుల స్మృతి చిహ్నంగా నిర్మించిన స్థూపం వద్ద, అమర వీరులకు నివాళులర్పించారు. దివంగత పోలీసులను స్మరిస్తూ ధర్మపురి సిఐ రాం నర్సింహా రెడ్డి నేతృత్వంలో, ఎస్ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో, సర్కిల్ లోని పోలీసులు స్మారక స్థూపం వద్ద లాంఛనాలతో పోలీసులు, నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు.అమర వీరుల సంస్మరణ దినోత్సవ నేపథ్యాన్ని వివరించారు. అమర పోలీసుల ఆత్మశాంతికి మౌనం పాటించారు.



# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**
**-పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ పరామర్శ**

**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 21 :** జిల్లా పరిధిలోని చందుర్తి మండలం లింగంపెట గ్రామ శివారులో గల అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించి,అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన ఎస్పీ అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శస్త్" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన192 మంది



పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని ఎస్పీ గారు తెలిపారు.జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత,రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని,దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు.విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.ఇట్టి కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ,2kరన్,ఓపెన్ హౌస్,వ్యాసరచన పోటీలు,ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, వీరప్రసాద్, శ్రీనివాస్,మొగిలి, శ్రీనివాస్,నటేష్, ఆర్.ఐ రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పండగపూట విషాదం

**-రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి.. ఒకరి పరిస్థితి విషమం..**



**చురకలు విలేకరి, గొల్లపల్లి, అక్టోబర్ 21 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి సమీపంలో ఎస్సీ కాలనీ వద్ద వెంకటేశ్వర ఫంక్షన్ ప్యాలెస్ ముందు ఆదివారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. జగిత్యాల నుండి రాంనూర్ కి వెళ్లే శ్రీకాంత్ అతివేగంగా వచ్చి ఢీ కొట్టినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.గొల్లపల్లి మండలం గోవిందుపల్లెకు చెందిన అల్లూరి రాఘవరెడ్డి,వెల్గటూర్ మండలం లోని రాంనూర్ కు చెందిన బిదారి శ్రీకాంత్ ప్రమాద స్థలంలోనే మృతి చెందారు.అలాగే అల్లూరి రాఘవరెడ్డి భార్య అల్లూరి సుగుణ కు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. రాఘవరెడ్డి ఈమధ్య ఫంక్షన్ ప్యాలెస్ ముందు నూతన గృహ నిర్మాణానికి భూమి పూజ చేసి బోర్ వేయించారు. భూమి పూజ చేసిన స్థలంలో దీపాన్ని వెలిగించి తిరిగి గొల్లపల్లికి వెళ్లే గ్రామంలో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద స్థలాన్ని సి ఐ రామ్ నరసింహారెడ్డి , ఎస్సై కృష్ణ రెడ్డి సందర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 21 :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.గ్రామస్తులు కథనం ప్రకారం దమ్మన్న పేట గ్రామానికి చెందిన జగిశెట్టి సచిన్ అలియాస్ వినయ్ గత కొంతకాలంగా వెరికోస్ వెయిన్స్ తో బాధపడుతున్నాడని, ఇటీవల హైదరాబాద్ ఓ హాస్పిటల్లో వెర్కోస్ ఆపరేషన్ జరిగి డిశ్చార్జ్ ఇంటికి వచ్చాడని, మళ్ళీ వ్యాధి తిరగ బడడం తో మనస్తాపం గురైన వినయ్ సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.



## అమర పోలీసుల త్యాగాలు మరువలేనివి

**-ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి**



**చురకలు విలేకరి,ధర్మపురి,అక్టోబర్ 21 :** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాం నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా ధర్మపురి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎంతమంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారని వారి త్యాగాలు మరువలేనివని వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పులిచెర్ల ఉదయ్ కుమార్, మిర్యాల రవికుమార్, ఫైర్ ఆఫీసర్ శ్రీకాంత్,ధర్మపురి ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు చిలుములలక్ష్మణ్, ఒజ్జల లక్ష్మణ్,గాజు సాగర్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లు పులి రవికుమార్ గౌడ్, రామస్వామి, కానిస్టేబుల్ లు రమేష్ నాయక్, రణధీర్ గౌడ్, కరబుజ నరేష్, ఆరిప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి మృతిపై టెమ్రీస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి విచారణ

**-ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి**

**-జిల్లా ఇంచార్జికి ఎంఐఎం నేత ఆరిఫ్ అహ్మద్ విజ్ఞప్తి**



**కరీంనగర్ రూరల్,అక్టోబర్ 21 :** నగరంలోని మైనారిటీ గురుకుల బాలుర కళాశాల-3 మగ్ధూమ్‌పూర్‌లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అన్నారంకు చెందిన విద్యార్థి నదిముద్దీన్,అనుకోని సంఘటనలో రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతి చెందాడు.కళాశాల పక్కనే రాజీవ్ రహదారిపై లారీ ఢీ కొట్టడంతో విద్యార్థి నదీమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ అంశంపై మైనారిటీ గురుకుల హెడ్ ఆఫీస్ హైదరాబాద్ నుంచి జిల్లా ఇన్చార్జి మహమ్మద్ సుభాన్ మంగళవారం మగ్ధూమ్ పూర్ మైనారిటీ గురుకులాన్ని సందర్శించారు.ఘటనకు జరిగిన అంశాలపై అరా తీసి, ఉద్యోగులతో,సిబ్బందితో,పిల్లలతో మాట్లాడి,వివరాలను నోట్ చేసుకున్నారు.విచారణకు వచ్చిన అధికారి సుబహాన్‌ను ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గారి ఆదేశాల మేరకు ఎంఐఎం నేత,మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్,ఖాజా మజాహారోద్దీన్‌లు కలిసి కళాశాలలో నెలకొన్న పరిస్థితులపై మాట్లాడారు.మృతుడి కుటుంబానికి శాఖ పరంగా,ఉద్యోగుల తరపున ఆర్థిక సాయం అందించేలా కృషి చేయాలని జిల్లా ఇన్చార్జికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థి నదీముద్దీన్ కుటుంబ సభ్యులతో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్ మాట్లాడారు. సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కళాశాలలో వెనకవైపు గోడ మూడు ఫీట్లు మాత్రమే ఉండడంతో విద్యార్థులు సులువుగా బయటికి వెళ్లే అవకాశం ఉన్నందున ఈ ప్రమాదం జరిగిందని ఎంఐఎం నాయకులు జిల్లా ఇన్చార్జి దృష్టికి తీసుకెళ్లారు.ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని,విద్యార్థులకు తగినంత సెక్యూరిటీ కల్పించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకోవద్దని వారికి స్వేచ్ఛగా చదువు చెప్పడంతో పాటు తగినంత సెక్యూరిటీ కల్పించాలని, భద్రతాపరమైన లోపాలు ఎక్కువగా ఉన్నాయని,సీసీ కెమెరాల పనితీరు లేదని వీటిని తక్షణమే బాగు చేయాలని లేకుంటే మరో సంఘటన పునరావృతమైతే ఎంఐఎం పార్టీ పక్షాన ఊరుకోబోమన్నారు.తక్షణ సాయం కింద 20వేలను ఎంఐఎం నేత ఆరిఫ్ అహ్మద్, మజహరోద్దీన్‌ల సమక్షంలో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.కాగా విద్యార్థి మృతదేహానికి శవపరీక్షలు పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియల కోసం స్వగ్రామానికి, మృతుడి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మగ్ధూమ్ పూర్ మైనారిటీ గురుకుల పాఠశాలలో సుల్తానాబాద్ సర్కిల్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఎంఈవో రవీందర్, సుల్తానాబాద్ మైనారిటీ నాయకులు, మైనార్టీ గురుకులాల ప్రిన్సిపాల్లు చంద్రమోహన్,మహేశ్,సాగర్, సంపత్, కుమారస్వామి,శ్రీధర్, సురేశ్, విజిలెన్స్ అధికారులు అక్రమ్‌పాషా, ఇంతియాజ్, ఉద్యోగులు,సిబ్బంది ఉన్నారు.

# అవార్డుకు ఎంపికైన.. డాక్టర్ దేవి లక్ష్మి నరసయ్య....



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 21 :** ఉమ్మడి కమాన్‌పూర్ మండలం రానాపూర్‌కు చెందిన దేవీ లక్ష్మీ నరసయ్య భారతీయ స్ఫూర్తి అవార్డుకు ఎంపికయ్యారు.దాదాపు 60కి పైగా స్వచ్ఛంద సేవఅవార్డులు అందుకున్న డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య అవార్డుల అమ్ముల పొదిలో మరొక ఉత్తమమైన.భారతీయ స్ఫూర్తి సేవా రత్న అవార్డులిప్రజాసేవ కోసం అంకితమై తెలంగాణ ఉద్యమంలో తను దేవుడిచ్చిన వరం లా భావించేపోలీసు ఉద్యోగాన్ని వదులుకొని. తెలంగాణ వచ్చేవరకు పోరాటం చేసి. నిరంతర ప్రజాసేవలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దేవి లక్ష్మీ నరసయ్య తెలంగాణ స్వేచ్ఛ. తెలంగాణఫ్రీడమ్ ఫైటర్గా గుర్తించి మరియువివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తూ.. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ప్రతి ఏటా హైదరాబాదులో ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ. స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ద్వారా ఎంపిక చేసి ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా నవంబర్ 5వ తేదీన డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య కు హైదరాబాదులోజరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందజేయనున్నారు..గత 30 సంవత్సరాలుగా విద్యార్థులకు. మోటివేషన్ క్లాసులు. తన పోలీసు ఉద్యోగం నుంచి వచ్చే జీతం నుంచి ఫ్యాన్లు.. కుర్చీలు.. పుస్తకాలు.. బల్లలు...విద్యా వాలంటీర్లు నియమించడం..యువకులకు స్పోర్ట్స్ డ్రెస్సులు షూలు.ఉచిత శిక్షణ శిబిరాలు. వేసవి కాలంలో జేసిఐ ద్వారా చలివేంద్రాలు.. పేదలకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ దుప్పట్లు.సేవా కార్యక్రమాలు చేస్తూ.. 78 సార్లు రక్తదానం చేసి..రక్తదానాలు. వైద్య శిబిరాలు నిర్వహిస్తూ...పేదవారికి ఉచితంగా బట్టలు. బియ్యము.. ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటూ తన వంతుగా సహాయం అందిస్తున్న దేవి లక్ష్మి నరసయ్యను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు డాక్టర్ లయన్ ఆకుల రమేష్ తెలిపారు.

# స్వగ్రామానికి చేరుకున్న అయ్యప్ప స్వాములు

**-రెండు నెలల క్రితం ఎల్లారెడ్డిపేట నుండి ద్యాగం నారాయణ ఎరుపుల రాజు మహా పాదయాత్ర శబరి వరకు సాగింది**

**-ఘనస్వాగతం పలికిన భక్తులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆక్టోబర్ 21 :** అయ్యప్ప భక్తులు మాల ధరించి రెండు నెలల క్రితం ముస్తాబాద్ మండల కేంద్రం నుండి మహా పాదయాత్రగా రాజు గురు స్వామి ఆధ్వర్యంలో సుమారు 35 మంది వెళ్లారు. మూడు రోజుల క్రితం స్వామివారి దర్శనం పూర్తిచేసుకుని ఇరుముల్లు అప్పజెప్పారు. అనంతరం బయలుదేరి దీపావళి రోజు ముస్తాబాద్ కు చేరుకున్నారు. ఎల్లారెడ్డిపేట నుంచి ఇద్దరు స్వాములు ద్యాగం నారాయణ, ఏర్పుల రాజు ఉన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు వారికి ఘన స్వాగతం పలికి భక్తి గీతాలు ఆలపించుకుంటూ అయ్యప్ప మందిరానికి వెళ్లి అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు దర్శనం చేసుకున్నారు.

**శబరిమాల మహా పాదయాత్ర ముగింపు సందర్భంగా సన్మానం**

శబరిమాల మహా పాదయాత్ర ముగింపు చేసిన సందర్భంగా ఎల్లారెడ్డిపేట పట్టణ నాయిబ్రాహ్మణ



సంఘము ఆధ్వర్యంలో ద్యాగం నారాయణస్వామి (టెంట్ )కి సన్మానం చేశారు.ఎల్లారెడ్డిపేట నుండి శబరిమల అయ్యప్ప స్వామి వద్దకు 1400 కి. మీ మహా పాదయాత్ర చేసుకొని విజయవంతంగా స్వగ్రామమైన ఎల్లారెడ్డిపేటకు తిరిగి వచ్చారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ద్యాగం లక్ష్మీనరసు ద్యాగంరాములు, ద్యాగం ఆగయ్య, ద్యాగం గోపి, ద్యాగం ఈశ్వర్, తదితరులు పాల్గొని సన్మానం చేశారు.

## ప్రమాదకరమని తెలిసినా,,,,,,,

## వేగాన్ని పెంచి నడుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్లు

**-రోడ్లపైకి రావడానికి జంకుతున్న ప్రజలు**

**-యాక్సిడెంట్ జరిగితే కానీ వేగాన్ని వీరు తగ్గించేట్లు లేరు**

**-అధికారులు పట్టించుకోరు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 21 :** అతివేగం ప్రమాదకరమని తెలిసినా,,,,,,,వేగాన్ని పెంచి ఇసుక ట్రాక్టర్లను డ్రైవర్లు నడుపుతున్నారు దీంతో ఏప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో భయం గుప్పిట్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.యాక్సిడెంట్ జరిగితే కానీ వేగాన్ని వీరు తగ్గించేట్లు లేరని అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.చాలా రోజుల తర్వాత మంగళవారము రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల అవసరాలకు ఇసుక తరలించుకోవడానికి ట్రాక్టర్ యజమానులకు అనుమతులు ఇచ్చారు.అధికారులు ఇచ్చిన అనుమతి పర్మిట్ సమయం దాటి పోకుండా ట్రాక్టర్ డ్రైవర్లు రీచ్ కావడానికి ట్రాక్టర్ల వేగాన్ని పెంచి నడుపుతున్నారు.ఇసుక ట్రాక్టర్ల వేగాన్ని చూసి గ్రామస్తులు రోడ్లపైకి రావడానికి జంకుతున్నారు.రెవిన్యూ పోలీసు అధికారులు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టిన చందంగా వ్యవహారించకుండా ఇసుక ట్రాక్టర్ల యజమానులతో చర్చించి వేగాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసి యాక్సిడెంట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వాణిజ్య వ్యాపారాలు

## పెంచేందుకే దుబాయి పర్యటన

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 21 :**తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలనే లక్ష్యంతో దుబాయ్ పర్యటనకు వెళ్లినట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.అక్కడ ప్రముఖ పెట్టుబడిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలు పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమైన ప్రాంతాలని వివరించారు. బొగ్గు, విద్యుత్, రైల్వే, రోడ్లు వంటి మౌలిక వసతులు ఉన్న ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని వివరించారు.గనులు,ఇన్ఫ్రాస్ట్రక్చర్,విద్యుత్ ఉత్పత్తి,ఫుడ్ ప్రాసెసింగ్, ఎడ్యుకేషన్, హెల్త్ సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ వ్యాపార వర్గాలను ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులతో సహకారం కొనసాగిస్తామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

## విధి నిర్వహణలో

## అమరుడైన మొహమ్మద్ అబ్దుల్ సుభాన్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 21 :** విధి నిర్వహణలో ఎస్సై ఎం ఏ సుభాన్ అమరుడు అయ్యాడని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. మంగళవారం పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ వద్ద గల మహమ్మద్ అబ్దుల్ సుభాన్ యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తమ విధి నిర్వహణలో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా మల్హార్ మండలం రుద్రారం వద్ద నక్సలైట్ల పేలుడులో తన ప్రాణ త్యాగం చేశాడని ఎస్ఐ పేర్కొన్నారు. ఆయన ప్రాణ త్యాగం వెలకట్టలేనిదని ఆయన వర్ణించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు రహీం ఖలీల్ ఖాన్ హెడ్ కానిస్టేబుల్ బాబు తో పాటు కుటుంబ సభ్యులు ఇర్ఫాన్ అంజుమ్ ఆఫ్ రా ఫర్హాన్ సిబ్బంది దాసి సతీష్, రమీజ్, శంకర్, మల్లయ్య, శ్రీనివాస్, శ్రీనాథ్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,,**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (గోదావరిఖని) అక్టోబర్ 21 :** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం,సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు.శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు.విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్,ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్,ఎన్టీపీసీ,ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు,ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప,ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని,పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ,ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని,ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి,నితీ,నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని,వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమర వీరుల కుటుంబ సభ్యులకు అందించారు.అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్,ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్,రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**చురకలు ప్రతినిధి,హనుమకొండ అక్టోబర్ 21 :** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు,వరంగల్,హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద, స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సియండి వరుణ్ రెడ్డి,ఎన్ సి సి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి,డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు,ఎస్.ఐలు పోలీస్.అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు, పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పించారు.

# బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 21 :** సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో మండలంలోని పలు కుటుంబాలకు బియ్యం మరియు నిత్యవసర సరుకులు మంగళవారం అందజేశారు.కమాన్ పూర్ మండలం,గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామం పేద కుటుంబానికి చెందిన యాదగిరి భాగ్యమ్మ కుటుంబానికి 25కిలోల బియ్యం,నిత్యవసర సరుకులు నాగారం గ్రామపంచాయతీ చెందిన ఇటవేన రాజయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి 25కిలోల బియ్యం నిత్యవసర సరుకులు జూలపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని ఇరుగురాల ఓదెలు భార్య లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యలను పరామర్శించి వారికి 50కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి,సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్,కామ సంతోష్, మచ్చ రాజేశం,కల్లేపల్లి నర్సింగం, ఇరుగురాల పోశం,వెంకటి, మధునయ్య ,రాజయ్య,కొమురయ్య, రేణుకుంట్ల మధునయ్య,పోషయ్య పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ రెండు గుల్ల చైర్మన్‌గా చెన్నయ్య

**-ఉపాధ్యక్షులుగా శ్రీహరి గౌడ్ ఏకగ్రీవం**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 21 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కెసిఆర్ నగర్ (డబుల్ బెడ్ రూమ్)లోని రెండు గుల్ల చైర్మన్‌గా కొత్త చెన్నయ్య ఉపాధ్యక్షులుగా గంట శ్రీహరిగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు గతంలో రెండు గుల్ల చైర్మన్‌గా భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఒక్కొక్క ఇంటికి వెయ్యి రూపాయల చొప్పున రెండు గుళ్ళ నిర్మాణాలకు సుమారు ఒక లక్ష 80 వేల రూపాయలు జమ చేశారు,అట్టి నిర్మాణం పనులను భాస్కర్ కుఅప్పగించారు.కానీ వాసులు అప్పగించిన బాధ్యతల మేరకు ఆయన రెండు గుళ్ళు నిర్మించాడు కానీ మైసమ్మ పోచమ్మ గ్రామ దేవతల విగ్రహాలను ఇప్పటికీ ప్రతిష్ఠించలేకపోయాడు దీంతో జాప్యం జరగడంతో ఆగ్రహించిన డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు భాస్కర్ ను చైర్మన్ పదవి నుంచి తొలగించి నూతన చైర్మన్‌గా కొత్త చెన్నయ్యను ఉపాధ్యక్షులుగా గంట శ్రీహరి గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రస్తుతం ఉన్న నలభై వేల రూపాయలు ఇంకా కాలనీవాసుల వద్ద రావలసిన 22 వేల రూపాయలతో మైసమ్మ పోచమ్మ గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించాలని డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 21 :** వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అతిథి డెవలపర్స్ కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.కొమ్మిడి రాకేష్ రెడ్డి అభిమానులు నయీం పాషా, శ్రీపతి రాజు లు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని కోరుకుంటున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో గెల్లు రాకేష్, బొడ్డుపల్లి రాజు, కూచన పెల్లి కుమారస్వామి, గిరవేన రంజిత్ ఉన్నారు.

# కాలనీవాసుల ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 21 :** పెద్దపల్లిలోని టీచర్‌కాలనీలో నివాసముండే డొంకెన రవి పెద్దపల్లి జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితుల్కైన సందర్భంగా, అదేవిధంగా పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ కల్చరల్ సెక్రటరీగా నియమితుల్కైన ఎడ్ల మహేందర్, ఈసి మెంబర్‌గా నియమితుల్కైన బండ లింగారావును కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులున్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 21 :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారు. భారత్-చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటి బుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది.మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడక్,సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి.సరిహద్దు భద్రతాదళం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే మహత్తర బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తి స్తుండగా,చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేం దుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది.ఆ పోరాటంలోపది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు.హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటి బుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది.ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళు లు అర్పించడం ఆనవాయితీ. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే




పోలీసులంటేఅటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే.సమయపాలన లేని విధులు,పై అధికారులతో తిట్లు,జనంతో ఛీత్కారాలు... ఇలా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు.అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్నా ఎవరూ గుర్తించడం లేదని చాలామంది పోలీసులు వాపోతున్నారు. పోలీసులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు. పోలీసులకు షిఫ్టు డ్యూటీలు అమలు చేయలంటూ ఉమ్మడి ప్రభుత్వం 2007లో జీవో జారీ చేసింది. తొమ్మిదేళ్ళు గడిచినా ఆ ఊసే లేదు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల విధులు విభిన్నం. వీరికి పని గంటలతో సంబంధంఉండదు.నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిందే.ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రతిక్షణం ఆలోచించాల్సిందే.దీంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.ఈ ఒత్తిడి కారణంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారు.పోలీసులు అందరినీ పరిగణన లోకి తీసుకొంటే 80 శాతం మంది తలనొప్పి,బీపీ,మధుమేహం,మెడ, వెన్నునొప్పి ఇలా ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి.హోంగార్డు, కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుళ్ల పరిస్థితి మరీ దారుణం.డ్యూటీకి వచ్చింది మొదలు తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు విరామం లేకుండా పనిచేయాల్సిందే. బందోబస్తు డ్యూటీల్లో పాల్గొనేవారి పరిస్థితి సరేసరి.సిబ్బంది కొరత కారణంగా సెలవులు మంజూరుకాక పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా రోజూ40 మంది సిబ్బంది అనారోగ్యంతోనే విధులకు హాజరవుతు న్నట్లు సమాచారం.ట్రాఫిక్ డ్యూటీలు నిర్వహించే సిబ్బంది కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు.ట్రాఫిక్ సిబ్బంది అనారోగ్యకర వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నందున ప్రభుత్వం వారికిఅదనపు వేతనం చెల్లిస్తున్నా సరైన ఆరోగ్య పరీక్షలు లేనికారణంగా ఇబ్బందులు తప్పడం లేదు.ఇన్ని సమస్యల మధ్య సమాజానికి ఇంత సేవ చేస్తున్న పోలీసులను గౌరవించడం మనందరి బాధ్యత.

**జగిత్యాల జిల్లాలో పోలీసు అమర వీరులు.......**

ఆనాటి కరీంనగర్ జిల్లాలోని ప్రస్తుత జగిత్యాల జిల్లాలో గల ధర్మపురి సర్కిల్ కేంద్రంలో ధర్మపురి బస్టాండ్ సమీపంలో పీపుల్స్ వార్ నక్సల్స్ ధర్మపురిలో పని చేస్తున్న రామడుగు మండలం వేదిరే గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సి.హెచ్. కోమల్ రెడ్డి, పీసీ 1072 ను జూలై 23,1985 నాడు జిల్లా లో మొట్ట మొదటి సారిగా పోలీస్ ల పై కాల్పులు జరిపి హత మార్చారు.ఆ తర్వాత కథలాపూర్ మండలం భూషణ్ రావుపేటలో ఫిబ్రవరి 23,1991నాడు ముహమ్మద్ మొయిన్ ఒద్దీన్ పీసీ నెంబర్ 852,మరియు హెడ్ కానిస్టేబుల్ హెచ్.సి 485, ఫాజలోద్దీన్ లను పీపుల్స్ వార్ నక్సల్స్ కాల్చి చంపడం జరిగింది.జగిత్యాల మండలం హబ్సీపూర్ గ్రామంలో సెప్టెంబర్ 10,1991నాడు సయ్యద్ మోబిన్ హెడ్ కానిస్టేబుల్ హెచ్.సి 520 ను కాల్చి చంపడం జరిగింది.మెట్‌పల్లిలో ఏప్రిల్ 28,1993 నాడు,హెడ్ కానిస్టేబుల్ హెచ్.సి 1113,యం.ఏ,లతిఫ్‌ను కాల్చి చంపడం జరిగింది.సారంగాపూర్ మండలం బట్టపల్లి,పోతారం,నేరెళ్ల గ్రామాల మధ్య పీపుల్స్‌వార్ నక్సల్స్ అమరచిన బ్లాస్టింగ్‌లో అక్టోబర్ 12,1993 నాడు సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెచ్.సి నెంబర్ 1515,శ్రీనివాస్,పీసీ నెంబర్ 1713, రాజయ్య, పీసీ,శ్రీనివాస్,పీసీ,నెంబర్ 812,ప్రకాష్‌లు హతం అవ్వడం జరిగింది.

**అమరులు..... వీరే....**

1998 మే 28న బెల్లంపల్లి పాతబస్తీ దగ్గర సికాస (సింగరేణి కార్మిక సమాఖ్య) పోలీసులకు మధ్య జరిగిన కాల్పుల్లో హెడ్ కానిస్టేబుళ్లు సంజీవ్ కుమార్,శేషులు మరణించారు. 1999 డిసెంబర్ 2న ఖానాపూర్ మండలం తార్లపాడు వద్ద మావోయి స్టులు మందుపాతర పేల్చడంతో ఖానాపూర్ ఎస్సై సింగం మల్లేష్, కానిస్టేబుళ్ పున్నంచండ్లు మరణించారు.పి.చక్రపాణి (సీఐ), ఎస్సైలు సీహెచ్ లక్ష్మణ్ రావు, టి.రాజన్న,బి.కోటి నాయక్,అహ్మద్ షరీఫ్, ఎస్. మల్లేష్,సయ్యద్ ఖాదీర్ ఉల్ హక్,సీహెచ్ మధన్ మోహన్ (ఎఎస్సై),హెడ్ కానిస్టేబుల్ ళ్లు ఎం లక్ష్మణ్,ఎంఎ గఫర్,ఎండీ జాహురుద్దిన్, ఎంఎ జలీల్,ఎకె హైదేర్,తాహేర్ మహ్మద్, ఎ. గోవర్ధన్, సయ్యద్ హమీద్ ఉద్దీన్,జానరావు,ఎ.సంజీవరెడ్డి,జి. శేషయ్య,కానిస్టేబుళ్లు ఎస్ఎస్.చారి, అశోక్ రావు,కె.జగన్నాథ్ రావ్.విఠల్ సింగ్,జె. ముకుంద్ రావ్, పి.రఘునాథ్, ఎంఎ జావిద్,జి. బాపురావ్, వేణుగోపాల్,బోజరాం,మోహన్ దాస్,గణపతి,సాగిర్ అహ్మద్, కె. అశోక్,జె.సతీష్ బాబు,మంగిలాల్, సి. రామరావు,అంకమ్ రావు,ఆర్. కబీర్ దాస్,ఎం.గోవింద్ రావ్,ఆర్. శంకర్, ఆర్.ఓంకార్,కె. సుభాష్,శివశంకర్, కె. రాజేశ్వర్,పూనమ్ చంద్,ఆర్. నర్సయ్య, ఆర్. నర్సయ్య,ఎ. భీంరాట్లులు అమరులయ్యారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా



**-బైరి విజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 21 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ (ఎఫ్‌బిఏటి) రాష్ట్రజాయింట్‌సెక్రటరీబైరివిజయ్ కుమార్ తెలిపారు.హైదరాబాద్ నాంపల్లి క్రిమినల్ కోర్టు హాల్‌లో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ ఎన్నికల్లో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి విజయ్ కుమార్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలో విలేకరులతో మాట్లాడిన ఆయన న్యాయవాదుల ఐక్యతను బలోపేతం చేసి,న్యాయ వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తాను.రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల సంక్షేమ కార్యక్రమాలు చేపడతాను అని తెలిపారు.తన ఎన్నిక విజయానికి సహకరించిన తెలంగాణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు సహచర న్యాయవాదులకు బైరి విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అడ్లూరి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 21 :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసారు.ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి మండలానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# పేద విద్యార్థి మృతిపై పరిమళించిన మానవత్వం

**-ఎంఐఎం నేత గులాం అహ్మద్ విజ్ఞప్తికి స్పందించిన సెక్రటరీ షఫీఉల్లా**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, అక్టోబర్ 21 :** నగరంలోని మైనారిటీ గురుకుల బాలుర కళాశాల-3 మగ్ధూమ్ పూర్ లో ఇంటర్ ఓకేషనల్ ఫస్టియర్ చదువుతున్న మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అన్నారంకు చెందిన విద్యార్థి నదిముద్దీన్, అనుకోని సంఘటనలో లారీ ఢీకొనడంతో రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతి చెందాడు.ఈవిషయం తెలిసిన వెంటనే ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి ఫోన్ ద్వారా ఎంఐఎం కరీం నగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సమాచారం అందిం చారు.మృతుడు విద్యార్థి నదీమ్ కు తండ్రి లేడని,తల్లి డయాలసిస్ పేషేంట్ అని,ఒక మైనర్ సోదరి ఉందని, పూర్తిగా నిరుపేద కుటుంబానికి చెందిన వాడని గులాం అహ్మద్ వివరించారు. బారిష్టర్ అసదుద్దీన్ ఆదేశాల మేరకు ఈఅంశంపై మాట్లాడడానికి గులాం అహ్మద్ మంగళవారం ఉదయం హైదరాబాద్ వెళ్లి..తెలంగాణ మైనారిటీ గురుకులాల సెక్రటరీ బి షఫీఉల్లాను నాంపల్లి టేమ్రిస్ హెడ్ ఆఫీస్‌లో కలిసి, మృతుడు విద్యార్థి నదిముద్దీన్ కుటుంబ దీన పరిస్థితిని, టేమ్రిస్ సెక్రటరీకి వివరించారు.టేమ్రిస్ ద్వారా ఒక లక్ష సాయమే అందిచాల్సి ఉండగా,ఎంఐ ఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సూచన తో,గులాం అహ్మద్‌హుస్సేన్ విజ్ఞప్తి మేరకు రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని అందించడంతోపాటు మృతుని కుటుం బంలో ఒకరికి సొసైటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని, సెక్రటరీ షఫీఉల్లా హామీ ఇచ్చారని గులాం అహ్మద్ తెలిపారు.కాగా మృతుడి కుటుంబానికి పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందించ డానికి ఉమ్మడి జిల్లాకు చెందిన టెమ్రీస్ ఉద్యోగులు, సిబ్బంది ముందుకు వచ్చారు. ఈమొత్తం నగదును మృతుడి కుటుంబ సభ్యుల పేరిట డిడి లేదా చెక్కు రూపంలో అందజేస్తామని అధికారులు తెలిపారు. తమ అధినేత సూచనతో తన విజ్ఞప్తి మేరకు మానవతా దృక్పథంతో స్పందించి, పేద కుటుంబానికి ఆసరాగా నిలిచిన టేమ్రిస్ సెక్రటరీ షఫీ ఉల్లాకు గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి సాయం చేస్తామని ప్రకటించిన టేమ్రిస్ కరీంనగర్ జిల్లా ఉద్యోగులకు, సిబ్బందికి ఎంఐఎం నేతలు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా లక్ష్మి కటాక్ష హోమం



**చురకలు ప్రతినిధి కోరుట్ల అక్టోబర్ 21 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో లక్ష్మి కటాక్ష హోమం ఘనంగా నిర్వహించారు. వ్యాపారులు తమ వ్యాపార వికాసం కోసం, ధనలోటు లేకుండా ఉండేందుకు ఈ హోమాన్ని జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షుడు కటుకం గణేష్ ఉపాధ్యక్షుడు ఎలిగేటి సుమన్ ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్ కోశాధికారి అడువాల ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు కటుకం రాజశేఖర్ గాజుల రమేష్, అనుమల్ల శంకర్ చింత లక్ష్మీనారాయణ తాటిపాముల శ్రీనివాస్ దొంతుల నాగరాజు సిరిపురం రాజ్ కుమార్ ఓలేపు దేవరాజం లక్కంపల్లి విజయ్ తాటిపాముల మణికంఠ, మిట్టపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు